## విద్యుదాఘాతంతో గిరిజనుడి మృతి

గూడూరు, అక్టోబర్ 8 : విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. లక్ష్మీపురం గ్రామానికి చెందిన వాంకుడోత్ గణేశ్ తన వ్యవసాయబావిలో మోటర్ పడిపోవడంతో అదే గ్రామానికి చెందిన అజ్మీరా బాలాజీ (40) ని తీయాలని కోరాడు. బాలాజీ బావిలోకి దిగి మోటర్, స్టార్టర్ తీస్తున్న క్రమంలో విద్యుత్‌తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్‌లో బావిలోనే మునిగి మృతి చెందాడు. బాలాజీకి భార్య పద్మ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వారిని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు కోడి రవి, సర్పంచ్ రాధానర్సింహానాయక్ పరామర్శించారు.

### కేసముద్రంలో మరొకరు..

కేసముద్రం : విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన ఘటన కేసముద్రం విలేజ్ గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకా రం.. ఎన్టీఆర్ నగర్ కాలనీ చెందిన గడ్డం మురళి(42), వేముల యాకయ్య కొన్ని రోజుల నుంచి కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నారు. ఇంటి పై భాగంలో ఇనుప రాడ్లను ముక్కలుగా చేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు షాక్ గురయ్యారు. మురళి అక్కడిక్కడే మృతి చెందాడు. యాకయ్య స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మురళీకి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

### చికిత్స పొందుతూ ఒకరి మృతి

డోర్నకల్, అక్టోబర్ 8 : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన బలపాల గ్రామంలో జరిగింది. బలపాల గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు డోర్నకల్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇటీవల చిల్కోడు గ్రామంలో విద్యుత్ స్తంభం నుంచి పడి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. కుటుంబసభ్యులు ఖమ్మంలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు.

### బయ్యారంలో మరొకరు..

బయ్యారం : చికిత్సపొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన బయ్యారం మండలంలోని సంత్రాలపోడ్ తండాలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. సంత్రాలపోడ్ తండాకు చెందిన గుగులోత్ కృష్ణ (65)కు ఇంటి పక్కన వారితో గొడవ జరగడంతో మనస్తాపం చెంది శనివారం పురుగుల మందు తాగాడు. కుటుంభ సభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి భార్య కమ్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.



తొర్రూరులో యాదవ సింహగర్జన సభలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు



వెంకటాపురం గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం అనంతరం సర్పంచ్ లింగన్నగౌడ్‌ను కుర్చీలో కూర్చోబెట్టి సత్కరిస్తున్న మంత్రి దయాకర్‌రావు

# కాంగ్రెస్ బ్రోకర్ మాటలు నమ్మొద్దు

- డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు
- వాళ్లు పాలనలో ఉన్న రాష్ట్రాల్లో చేయని పనులను తెలంగాణలో చేస్తామంటే నమ్మాలా?
- సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష
- బొమ్మనబోయిన రాజేందర్‌కు త్వరలోనే మంచి గుర్తింపు
- యాదవ సింహ గర్జన సభలో మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, అక్టోబర్ 8 : 'కాంగ్రెస్ బ్రోకర్ మాటలను నమ్మొద్దు.. వాళ్లు డబ్బు సంచులతో వచ్చి ఉపన్యాసాలు దంచిపోతారు. ప్రజలకు మొండిచేయి చూపిస్తారు. ఎప్పటికైనా తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష.. సార్‌ను నమ్ముకుంటేనే మనం చల్లంగా ఉంటాం. ప్రజలు అప్రమత్తంగా ఉండి మరోసారి సీఎం కేసీఆర్‌కు అవకాశం కల్పించాలి' అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఇటీవల మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రముఖ రియల్టర్ బొమ్మనబోయిన రాజేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం తొర్రూరు పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో యాదవ సింహ గర్జన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మంత్రి ఎర్రబెల్లి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ దుష్ట పాలనతో తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. దేశాన్ని ఏకధాటిగా 40 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు దళితబంధు, రైతుబంధు, రైతు బీమా, పింఛన్లు, కేసీఆర్ కిట్ల వంటి పథకాలను అమలు చేశారా? అని ప్రశ్నించారు. కనీసం ఇప్పుడు వాళ్లు పాలిస్తున్న రాష్ట్రాల్లోనైనా ఇలాంటి పథకాలను అమలు చేస్తున్నారా?, అక్కడ ఇవ్వనివి తెలంగాణలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు. జనాలకు ఇచ్చేది లేదన్నారు. అలాంటి వాళ్లను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి ప్రజలకోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. కేసీఆర్ సార్ బాగుంటేనే మనం బాగుంటామని, బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను మనం కాపాడుకోవాలన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన రాజేందర్‌కు త్వరలోనే తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చూసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ప్రజాసేవకే అంకితమైన రాజేందర్‌ను కడుపులో పెట్టుకునే బాధ్యత తనదేనన్నారు.

### అయ్యప్ప గుడికి విరాళం...

తొర్రూరులోని అయ్యప్ప గుడికి బొమ్మనబోయిన రాజేందర్‌యాదవ్ అందించిన రూ.15 లక్షల చెక్కును మంత్రి దేవాలయ ట్రస్టుకు అందజేశారు. మంత్రి కూడా రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గంగమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతకుముందు తొర్రూరు పట్టణంలోని పాల కేంద్రం నుంచి ఆర్ అండ్ బీ అతిథి గృహం మీదుగా ఎల్‌వైఆర్ గార్డెన్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి ఓపెన్ టాప్ వాహన మెక్కి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా యాదవులు భారీ ఎత్తున పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, రైతు సమితి జిల్లా సభ్యుడు రామసహాయం కిశోర్‌రెడ్డి, కౌన్సిలర్ దొంగరి రేవతీశంకర్, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, నాయకులు మణిరాజ్, తూర్పాటి రవి, గుండాల నర్సయ్య, ముద్దసాని సురేశ్, యాదవ సంఘం నాయకులు బసనబోయిన మురళీయాదవ్, చిన్న వెంకన్న, బొల్లు మురళీయాదవ్, బొమ్మరబోయిన వెంకన్నయాదవ్, ఎనుగంటి నరేశ్, రాజ్‌యాదవ్ పాల్గొన్నారు.

### జీపీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటాపురం గ్రామాన్ని రూ.21కోట్లతో అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని, మండలంలో ఈ గ్రామాన్ని ఒక ప్రత్యేక కూడలిగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. వెంకటాపురం నుంచి చుట్టు పక్కల గ్రామాలను కలుపుతూ అన్ని రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చామన్నారు. అంతర్గతంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు తెలిపారు. ఒకప్పుడు గ్రామంలో రోడ్లు, తాగు నీరు కూడా సరిగా ఉండేది కాదని, ఇవాల అన్ని మౌలిక సదుపాయాలు కల్పించుకున్నామన్నారు. ఈ రోజు గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకున్నామన్నారు. ప్రజా అవసరాలకు సరిపోయే పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. సీఎం కేసీఆర్ రూపొందించిన అభివృద్ధి నమూనా దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. ప్రభుత్వ సంక్షేమం అందని గ్రామం, కుటుంబం రాష్ట్రంలో లేదని మంత్రి తెలిపారు. మరోసారి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, సర్పంచ్ శీలం లింగన్నగౌడ్, ఉప సర్పంచ్ ధరావత్ రవి, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణంలో మంత్రి ఎర్రబెల్లి 33 మంది ఎస్సీ లబ్ధిదారులకు 75 గజాల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దళితులను అన్ని రకాలుగా ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు.

## బల్లార్ష సెక్షన్‌లో రేపటి నుంచి రైళ్లు యథాతథం

కాజీపేట, అక్టోబర్ 8 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్–బల్లార్ష రైల్వే సెక్షన్‌లో కొన్ని నెలలుగా రద్దు చేసిన, కుం దించిన పలు ప్యాసింజర్ రైళ్లను రైల్వేశాఖ తిరిగి ఈ నెల 10 నుంచి యథావిధిగా నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు ఆదివారం తెలిపారు. బలార్ష సెక్షన్‌లోని పలు స్టేషన్ల మధ్య జరిగిన మూడోలైన్ లాకింగ్, ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా రైల్వే అధికారులు ఈ సెక్షన్‌లో తిరిగే రామగిరి, సింగరేణి ప్యాసింజర్ రైళ్లను రద్దు, కుందించి నడిపారు. ప్రస్తుతం మూడోలైన్ పనులు పూర్తి కావడంతో తిరిగి యథావిధిగా నడిపిస్తున్నట్లు చెప్పారు. కాజీపేట రైల్వే జంక్షన్–సిర్పూర్ టౌన్‌ల మధ్య నడిచే రైలు నంబర్ 17003 రామగిరి ప్యాసింజర్ (మెమొ) రైలును ఈ నెల 10 నుంచి, బల్లార్ష– కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే రైలు నంబర్ 17004 రామగిరి ప్యాసింజర్ (మెమొ) రైలును 11 నుంచి, భద్రాచలం రోడ్డు– బలార్ష మధ్య నడిచే 17033 సిం గరేణి ప్యాసింజర్ రైలును ఈ నెల 11 నుంచి, సిర్పూర్ టౌన్– భద్రాచలం రోడ్డుల మధ్య నడిచే 17034 సింగరేణి ప్యాసింజర్‌ను ఈ నెల 10 నుంచి నడుపుతున్నట్లు తెలిపారు. బల్లార్ష సెక్షన్‌లో జరుగుతున్న మూడోలైన్ పనుల కారణంగా గతంలో సింగరేణి ఫ్యాసింజర్ రైలును రైల్వే అధికారులు భద్రాచలం రోడ్డు– వరంగల్ రైల్వే స్టేషన్ల వరకే కుందించి నడిపారు. ఈ నెల 10 నుంచి బలార్ష సెక్షన్‌లో రామగిరి, సింగరేణి ఫ్యాసింజర్ రైళ్లను పూర్తిస్థాయిలో యథావిధిగా నడుస్తాయన్నారు. ఈ సెక్షన్‌లో ప్రయాణాలు సాగించే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 8: మండలంలోని రాయపర్తి, తిర్మలాయపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు జినుగు బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఆయన బుచ్చిరెడ్డి నివాసానికి వెళ్లి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల కేంద్రానికి చెందిన ముద్రబోయిన రమేశ్ కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ్మానాయక్, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, మండల ఆర్బీఎస్ కో ఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, మండల నాయకులు పూస మధు, గారె న ర్సయ్య, గజవెల్లి అనంత ప్రసాద్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, కే దయాకర్‌రావు, వనజారాణి, సంతోష్ గౌడ్, చందు సతీష్ యాదవ్, యుగేందర్‌రెడ్డి, రామశేఖర్, రాజు, ఉపేందర్, చెవ్వ రాజు, సతీశ్ కుమార్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565